RNI NO : TELTEL/2023/88524

మెదక్ టుడే
దిన పత్రిక

పచ్చి నిజం
సూటిగా మాట్లాడే వాడికి
శత్రువులు ఎక్కువ
మాయమాటలు చెప్పేవాడికి
మిత్రులు ఎక్కువ....

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 234
ఆదివారం, ఆగస్టు 09, 2026, పేజీలు - 4 వెల : 2/-

## ఈ క్షణాన్ని ఆస్వాదించండి!

# యువతకు మోదీ బిగ్ మెసేజ్..




**న్యూఢిల్లీ :** ఐఐటీ లాంటి ప్రతిష్టాత్మక సంస్థల నుంచి బయటకు వచ్చే యువ మేధావుల నిర్ణయాలే రేపటి భారత భవిష్యత్తును దిశా నిర్దేశం చేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఢిల్లీ ఐఐటీ 57వ కాన్వొకేషన్ కి ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని, విద్యార్థులను ఉద్దేశించి ఉద్వేగభరితంగా ప్రసంగించారు.జీవితంలో సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతున్న తరు ణంలో, ఐఐటీ ప్రయాణంలో తోడ్పడిన అధ్యాపకులను, తోటి సిబ్బందిని ఎప్పటికీ మరచిపోకూడదని పిలుపునిచ్చారు. ప్రతిభా వంతులైన విద్యార్థులకు ప్రెసిడెంట్స్ గోల్డ్ మెడల్, డైరెక్టర్స్ గోల్డ్ మెడల్‌తో పాటు ఇతర ప్రతిష్టాత్మక పురస్కారాలను ఆయన స్వయంగా అందజేశారు. పతకాలు సాధించిన వారిలో బాలికల సంఖ్య మరింత ఎక్కువగా ఉంటే బాగుండేదని, రాబోయే రోజుల్లో మహిళా శక్తి మరింతగా రాణించాలని ఆకాంక్షిం చారు.ఆ కంగారు పక్కనపెట్టి... ఈ క్షణాన్ని ఆస్వాదించండి!క్యాంపస్ నుంచి బయటకు అడుగుపెడుతున్న వేళ ప్రతి విద్యార్థి మనసులో భవిష్యత్తుపై రకరకాల ఆలోచనలు, కొంత ఆందోళన ఉంటాయని ప్రధాని గుర్తుచేశారు. కొందరు మొదటి జీతం కోసం, మరికొందరు సరికొత్త నగరాల్లో ప్రయాణం కోసం, ఇంకొందరు తమ సొంత స్టార్టప్ కలల కోసం ఎదురుచూ స్తుం టారని చెప్పారు. లక్ష్యాలు వేరైనా ప్రతి ఒక్కరిలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతోందనే ఉత్సాహం సమానంగా ఉంటుందన్నారు. ప్రశ్నించడం కాదు.. సమస్యకు పరిష్కారం కనుగొనడంపై దృష్టిపెట్టాలన్నారు. బాధ్యతలు పెరిగేకొద్దీ గతం వైపు చూసుకుంటే ఈ క్యాంపస్ జ్ఞాపకాలే కొత్త శక్తిని ఇస్తాయని, అందుకే విద్యాబుద్ధులు నేర్పిన ప్రొఫెసర్లకు, అడుగడుగునా సహకరించిన నాన్-టీచింగ్ స్టాఫ్‌కు కృతజ్ఞతలు చెప్పి సెలవు తీసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో భాగంగా ఐఐటీ ఢిల్లీకి చెందిన సోనిపట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన 'పరమ్ ప్రజ్ఞ' అనే అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సూపర్ కంప్యూటింగ్ సదుపాయాన్ని ప్రధాని ప్రారంభించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, అడ్వాన్స్డ్ కంప్యూటింగ్ రంగాల్లో నూతన పరిశోధనలకు ఈ సూపర్ కంప్యూటర్ ఎంతగానో దోహదపడుతుందని స్పష్టం చేశారు. మారుతున్న ప్రపంచంలో నూతన సాంకేతికతను ఒడిసిపట్టుకున్న వారే అగ్రస్థానంలో నిలుస్తారని వివరించారు.

## ఇక వీరికీ రూ 500కే వంట గ్యాస్
### ప్రభుత్వం తాజా నిర్ణయం




**హైదరాబాద్, ఆగస్టు 8 :**తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మహాలక్ష్మీ పథకం మరింత విస్తరించాలని డిసైడ్ అయింది. ఆరు గ్యారంటీల అమలు ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ప్రభుత్వం.. కొత్త లబ్ధి దారుల విషయంలోనూ మార్గదర్శకాలు ఖరారు చేసింది. అందులో భాగంగా కొత్తగా 5 లక్షల మంది కి రూ 500 కే వంట గ్యాస్ పథకం అమలు చేసేందుకు సమాయాత్తం అయింది. లబ్ధి దారుల ఎంపిక పైనా ఒక నిర్ణయానికి వచ్చారు. దీంతో.. ఈ పథకం అమలుతో పెద్ద సంఖ్యలో పేదలకు లబ్ధి కలగనుంది.తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లోని మహాలక్ష్మి పథకంలో భాగంగా అమలు చేస్తున్న రూ.500కే గ్యాస్? సిలిండర్? సదుపాయాన్ని మరో అయిదు లక్షల మందికి అందే విధంగా కసరత్తు చేస్తోంది. ఈ మేరకు పౌర సరఫరాల శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 42.90 లక్షల కుటుంబాలు ఈ పథకం కింద లబ్ధి పొందుతున్నారు. తాజాగా మరో 5 లక్షల పైచిలుకు కుటుంబాలను ఈ పథకానికి అర్హమైనవిగా పౌర సరఫరాల శాఖ గుర్తించింది. అర్హుల జాబితాను సైతం గుర్తించిన అధికారులు.. తుది ఆమోదం కోసం ప్రభుత్వానికి నివేదించారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించి, నిధులు విడుదలైన వెంటనే కొత్త లబ్ధిదారులకు సబ్సిడీ వంట గ్యాస్ పథకం పంపిణీ ప్రారంభం కానుంది.

ఈ పథకం కోసం మొత్తం 91.49 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.

## మాకు క్షుద్ర రాజకీయాలు
# తెలియవు
### : కేటీఆర్



**హైదరాబాద్, ఆగస్టు 8 :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు క్షుద్ర రాజకీయాలు తెలియవు అని పేర్కొన్నారు. క్షుద్ర పూజలంటూ కాంగ్రెస్ నేతలు క్షుద్ర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈరోజు (శనివారం) తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. మాజీ మంత్రి హరీశ్‌రావు గుడికి వెళ్లడం తప్పా? అని ప్రశ్నించారు. రైతులపై రేవంత్‌రెడ్డికి కనీస పరిజ్ఞానం లేదు..స్ట్రెయిట్ రాజకీయాలు మాత్రమే తమకు తెలుసునని కేటీఆర్ స్పష్టం చేశారు. రైతులపై రేవంత్‌రెడ్డికి కనీస పరిజ్ఞానం లేదని తెలిపారు. తాము డిమాండ్ చేస్తేగానీ పంప్‌లు ఎందుకు ఆన్ చేయలేదని ప్రశ్నించారు.

## సాగునీటి ప్రాజెక్టులకు
# రూ.5 వేల కోట్ల నిధులు
### : ఉత్తమ్



**హైదరాబాద్, ఆగస్టు 8 :** సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ, =ఢ= కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు. ఈరోజు (శనివారం) సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు. పత్తిపాక రిజర్వాయర్‌ను ఫాస్ట్‌ట్రాక్‌లో పూర్తి చేయాలని ఆదేశించారు. పత్తిపాకతో కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని పేర్కొన్నారు.

రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి..2.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణే లక్ష్యమని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. ఆగస్టు నెలాఖరులోగా పత్తిపాక డీపీఆర్ సిద్ధం చేస్తామని తెలిపారు. 96 శాతం పూర్తైన రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. రోళ్లవాగుతో 15 వేల ఎకరాల చివరి ఆయకట్టుకు నీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు. భూసేకరణ, టెండర్లు, అనుమతులను సమాంతరంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్వాసితులకు పరిహారం, పునరావాసం వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పెండింగ్ సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చాలని సూచించారు.




## హైడ్రాలో ఉద్యోగాల కోసం వస్తే అవమానిస్తారా..
# నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాల్సిందే
### : హరీశ్ రావు





**హైదరాబాద్, ఆగస్టు 8:** హైడ్రాలో డ్రైవర్ పోస్టుల భర్తీకి వచ్చిన నిరుద్యోగులను అవమానించడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. విద్యార్థులు, నిరుద్యోగులు అంటే ప్రభుత్వానికి ఎందుకు ఇంత కక్ష అంటూ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేస్తూ.. 32 నెలలు దాటినా ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు.'విద్యార్థులు, నిరుద్యోగులు అంటే మీ ప్రభుత్వానికి ఎందుకు ఇంత కక్ష రేవంత్ రెడ్డి? అధికారం కోసం ఎన్నికల సమయంలో విద్యార్థులు, నిరుద్యోగులను నెత్తిన పెట్టుకున్నారు. ఉద్యోగాలు ఇస్తామని హామీలు గుప్పించారు. ఇప్పుడు అదే నిరుద్యోగులు ఉద్యోగాల కోసం రోడ్ల మీదకు వస్తే వారి పట్ల ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా? హైడ్రాలో కేవలం 150 డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తే వేలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునేందుకు తరలివచ్చారు. ఇది నిరుద్యోగుల తప్పా? లేక ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైన మీ ప్రభుత్వం తప్పా? ఇంజినీరింగ్ చదివిన విద్యార్థులను ముఖ్యమంత్రి స్థాయిలో 'క్రిమినల్ వేస్ట్' అని అవమానించడం, ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులను అధికారులు దుర్భాషలాడటం చూస్తుంటే 'యథా రాజా.. తథా అధికారులు' అన్న సామెత గుర్తుకొస్తోంది. అధికారుల నోటివెంట ఇలాంటి మాటలు రావడం మరింత బాధాకరం. ఉద్యోగం కోసం వచ్చిన యువతను గౌరవంగా చూడాల్సిన అధికారులు వారినే అవమానిస్తే ఇక ఈ ప్రభుత్వం ఎవరి కోసం పనిచేస్తున్నట్టు?అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. 32 నెలలు దాటింది, ఆ హామీ ఏమైంది?' అని ప్రశ్నించారు.'రెండు లక్షల ఉద్యోగాలు నిజంగా భర్తీ చేసి ఉంటే.. ఈరోజు 150 డ్రైవర్ పోస్టుల కోసం వేలాది మంది నిరుద్యోగులు ఇలా క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చేదా? నీ రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్.






# ఘనంగా చేగుంట శ్రీ శ్రీ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి జాతర మహోత్సవం

**- 108 కలశాల శోభాయాత్ర, రథోత్సవంతో భక్తి పారవశ్యం**





**చేగుంట, ఆగస్టు 8 మెదక్ టుడే న్యూస్**

చేగుంట పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి జాతర మహోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.శ్రీ హనుమాన్ దేవాలయం నుండి 108 మంది ముత్తైదువులు 108 కలశాలతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం సుందరంగా అలంకరించిన రథంలో అమ్మవారి విగ్రహాన్ని ఉంచి పురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా భక్తులు, చిన్నారులు రథం తాళ్లను ఉత్సాహంగా లాగారు. ఆలయానికి చేరుకున్న భక్తులు తాము తెచ్చిన జలాలతో అమ్మవారికి అభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు, తీర్థప్రసాద వితరణ జరిగింది.రథయాత్ర సాగినంత మేరా డీజేలు, పటాకులు, భక్తుల జయజయధ్వానాలతో చేగుంట వీధులన్నీ పండగ వాతావరణాన్నిసంతరించుకున్నాయి.ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో పాలకవర్గం ఘనంగా నిర్వహించింది. ఆలయ కమిటీ చైర్మన్ ఉసికే శ్రీనివాస్, ప్రధాన అర్చకులు పోరండ్ల రాఘవేంద్ర శర్మ, ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ, వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్--44పై నిఘా మరింత పటిష్టం

**- అతివేగం, ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి**
**- 24 గంటలూ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ**
**- తూప్రాన్ టోల్‌గేట్ కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేసిన ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి**



**మెదక్, ఆగస్టు 8 (మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్ ):**

జాతీయ రహదారి--44పై నిఘాను మరింత పటిష్టం చేయాలని మల్టీ జోన్--× ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, ఐపీఎస్, అధికారులను ఆదేశించారు. శనివారం తూప్రాన్ టోల్‌గేట్ వద్ద ఉన్న కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఆయన తనిఖీ చేసి, సీసీ కెమెరాల నిఘా, అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఏటీఎంఎస్) పనితీరును పరిశీలించారు.ఎన్‌హెచ్--44పై వాహనాల రాకపోకలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అతివేగం, రాంగ్ లేన్‌లో ప్రయాణం, వ్యతిరేక దిశలో వాహనాల రాకపోకలు,హెల్మెట్, సీట్‌బెల్ట్ ఉల్లంఘనలు, ట్రిపుల్ రైడింగ్ వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి, సంబంధిత పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఏటీఎంఎస్‌లోని ట్రాఫిక్ మానిటరింగ్ కెమెరాలు, వాహన వేగాన్ని గుర్తించే వీఎస్‌డీ, రాడార్ ఆధారిత హెచ్చరిక వ్యవస్థలు, వేరియబుల్ మెసేజింగ్ సైన్ బోర్డులు తదితర వ్యవస్థలను ఐజీ పరిశీలించారు. రహదారిపై ప్రమాదాలు, నిలిచిపోయిన వాహనాలు, అడ్డంకులు, పాదచారుల రాకపోకలను ఎప్పటికప్పుడు గుర్తించి తక్షణ చర్యలు చేపట్టేలా సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగిం చుకోవాలని సూచించారు.అతివేగంగా ప్రయాణించే వాహనాల ను గుర్తించి ఈ--చలాన్ ద్వారా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితులు గుర్తించిన వెంటనే పోలీస్, అంబులెన్స్ సిబ్బందికి సమాచారం చేరేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు.కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా 24 గంటలూ నిఘా కొనసాగించాలని, సీసీ కెమెరాలు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్, సాంకేతిక పరికరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని ఐజీ ఆదేశించారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, నేరాల నియంత్రణతో పాటు అత్యవసర సేవలకు వేగవంతమైన స్పందన సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈతనిఖీలో మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు, ఐపీఎస్, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, ఎస్ఐ గంగా రాజు, టోల్‌గేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# చేగుంటలో 4 డయాబెటిక్ సెంటర్లను ప్రారంభించిన లయన్స్ క్లబ్

**- ఉచితంగా డయాబెటిస్ పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు**





**చేగుంట, ఆగస్టు 8 మెదక్ టుడే న్యూస్**

లయన్స్టిక్ ఇయర్ 2026-2027 సంవత్సరానికి గాను గవర్నర్ లయన్ డాక్టర్ ఎం. విజయలక్ష్మి ఆదేశాల మేరకు, డయాబెటిక్ ఇంచార్జ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ లయన్ సి.హెచ్. అరుణ సహకారంతో చేగుంట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 4 పర్మనెంట్ డయాబెటిక్ సెంటర్లను ప్రారంభించారు.చేగుంట పట్టణంలోని శ్రీ యశోద డయాగ్నొస్టిక్ సెంటర్, గణేష్ హాస్పిటల్, సంజీవని మెడికల్ ఢ ఆయుర్వేదిక్ హెర్బల్ స్టోర్, ఎస్.వి. హాస్పిటల్ లలో ఈ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఇకపై ఈ 4 కేంద్రాలలో ప్రజలకు డయాబెటిస్ పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ లయన్ రజనకు రామచంద్రం, సెక్రటరీ లయన్ బుర్కా నాగరాజు, ట్రెజరర్ లయన్ దుర్గం అనిల్ కుమార్, డిస్ట్రిక్ట్ సెక్రటరీ లయన్ ద్యావ లింగమూర్తి, జిల్లా చైర్మన్లు లయన్ దాసోజు వీరబ్రహ్మం, లయన్ మంచి కట్ల శ్రీనివాస్, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ శంభుని శ్రీనివాస్, లయన్ ఆకుల సంజీవ్, లయన్ డాక్టర్ అదెపు జ్ఞానేశ్వర్, లయన్ పులబోయిన రవికుమార్, లయన్ గుండ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఇంటర్మీడియెట్ విద్యార్థులకు గణిత, విజ్ఞాన శాస్త్ర అవగాహనా సదస్సు



**పటాన్ చెరు, ఆగస్టు 08:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత మరియు గణాంక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం ముత్తంగిలోని మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల సంగారెడ్డి మరియు ఎస్.ఓ.ఇ. బాలికల కళాశాలల ఇంటర్మీడియెట్ విద్యార్థుల కోసం ఒక ప్రత్యేక గణిత, విజ్ఞాన శాస్త్ర అవగాహనా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ మెయిన్, అడ్వాన్స్‌డ్ మరియు ఇంజనీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఈఏపీసెట్) వంటి ప్రవేశ పరీక్షలకు విద్యార్థులు సమర్థవంతంగా సన్నద్ధమయ్యే వ్యూహాలను అందించడంతో పాటు, ఇంజనీరింగ్, గణితం మరియు విజ్ఞాన శాస్త్రాలలో ఉన్నత విద్యను అభ్యసించేలా వారిని ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.ఈ కార్యక్రమంలో భాగంగా అధ్యాపక బృందం మరియు విద్యార్థి స్వచ్ఛంద కార్యకర్తలు (వాలంటీర్లు) కలిసి పరీక్షలకు సంబంధించిన ముఖ్యమైన భావనలు, పరీక్షలో సమయాన్ని ఆదా చేసేందుకు గణితంలో సులువైన మార్గాలు (షార్ట్ కట్లు), శాస్త్రీయ సమస్యలను పరిష్కరించే పద్ధతులు అలాగే సరైన వృత్తి మార్గదర్శనంపై విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థులు నేర్చుకున్న భావనలను మరింత పటిష్టం చేసుకునేందుకు ఒక ఆసక్తికరమైన క్విజ్ పోటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ పోటీలో విజేత సాధించిన విద్యార్థులకు గీతం సంస్థ లోగోతో కూడిన నీటి సీసాలు (వాటర్ బాటిళ్లు) మరియు పెన్నులను బహుమతులుగా అందజేశారు.పోటీ పరీక్షల కోసం తమలో ఆత్మవిశ్వాసాన్ని, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాలను పెంపొందించిన ఈ ఆచరణాత్మక చిట్కాలను, సులువైన పద్ధతులను విద్యార్థులు ఎంతగానో ప్రశంసించారు. మొత్తంగా ఈ కార్యక్రమానికి విద్యార్థుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది.గీతం విశ్వవిద్యాలయం అధ్యాపక సమన్వయకర్తలు డాక్టర్ పి. నరసింహస్వామి, డాక్టర్ శివారెడ్డి శేరి, డాక్టర్ పి. జితేంద్ర సేనాపతి, డాక్టర్ ఎస్. చక్రవర్తిల పర్యవేక్షణలో... విద్యార్థులు త్రిషల్ సాయి వల్లేపల్లి, చింతలకుంట నితిన్ కుమార్, సుభాంగి పాండా, అనుష్క ప్రజాపతి, పిర్లమర్ల లక్ష్మీ వజ్ర, తలమంచి మనోజ్ కుమార్ తదితరులు ఈ సామాజిక సేవా (ఔట్ రీచ్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# విద్యార్థుల సర్టిఫికెట్లు బందీనా.?

- ఫీజు బకాయిల పేరుతో విద్యార్థి భవిష్యత్తుతో చెలగాటం చట్టవిరుద్ధం
- వికారాబాద్ లోని మహావీర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాలకు హైకోర్టు గట్టి చురకలు
- బకాయిలుంటే చట్టపరంగా వసూలు చేసుకోవాలి. సర్టిఫికెట్లు మాత్రం వెంటనే ఇవ్వాల్సిందే
- ఫీజు రికవరీ పేరుతో విద్యార్థుల సర్టిఫికెట్లు బందీ చేసే అధికారం ఎవరికి లేదు
- హైకోర్టు తీర్పుతో ఆనందం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు




**హైదరాబాద్,ఆగస్టు,8, మెదక్ టుడే న్యూస్:(స్టేట్ బ్యూరో)**

ఫీజు బకాయిల పేరుతో విద్యార్థుల సర్టిఫికెట్లను కాలేజీల్లో బందీగా పెట్టుకోవడం ఇక చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయలేదన్న కారణంతో విద్యార్థి సమర్పించిన విద్యా ధ్రువపత్రాలను తన వద్దే ఉంచుకోవడం చట్టవిరుద్ధమని హైకోర్టు తేల్చి చెప్పింది. ఫీజు బకాయిలు ఉంటే వాటిని చట్టబద్ధమైన మార్గాల్లో వసూలు చేసుకోవాలని, విద్యార్థి సర్టిఫికెట్లను మాత్రం అడ్డుపెట్టుకోవద్దని హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వికారాబాద్ లోని మహావీర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాలలో హైదరాబాద్ కు చెందిన డాక్టర్. అద్వైత బోక్రే తన అడ్మిషన్ సమయంలో సమర్పించిన సర్టిఫికెట్లను తిరిగి ఇవ్వాలని కోరినా కాలేజీ యాజమాన్యం నిరాకరించడంతో హైకోర్టును ఆశ్రయించారు. ఫీజు బకాయిలు చెల్లించే వరకు ధ్రువపత్రాలు ఇవ్వబోమంటూ కాలేజీ తీసుకున్న నిర్ణయాన్ని ఆయన సవాల్ చేశారు. పిటిషనర్ తరఫున హైకోర్టు సీనియర్ డెసిగ్నేటెడ్ కౌన్సిల్ బ్రహ్మదండి రమేష్ వాదనలు వినిపించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి విచారణ చేపట్టి ఇటీవల తీర్పు వెలువరించారు.అడ్మిషన్ సమయంలో విద్యార్థి 10వ తరగతి మార్కుల జాబితా, ఇంటర్మీడియట్ మెమో, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, ఇన్టెర్న్షిప్ కంప్లీషన్ ధ్రువపత్రాలు, జాబితాలను కాలేజీకి సమర్పించినట్లు కోర్టు గుర్తించింది.

**సర్టిఫికెట్లను అడ్డుపెట్టుకునే హక్కు ఎవరికి లేదు**

ఫీజు బకాయిలు ఉన్నాయనే కారణంతో విద్యార్థి అసలు ధ్రువపత్రాలను నిలిపివేయడం సరైన పద్ధతి కాదని హైకోర్టు స్పష్టం చేసింది. బకాయిలు వసూలు చేసుకోవాలంటే కాలేజీ యాజ మాన్యం చట్టబద్ధమైన మార్గాలను అనుసరించాల్సిందే తప్ప విద్యార్థి భవిష్యత్తును అడ్డుకునేలా సర్టిఫికెట్లను బందీగా పెట్టుకోవడానికి వీల్లేదని తేల్చి చెప్పింది.తీర్పు ప్రతి అందిన వారంలోగా పిటిషనర్‌కు చెందిన అన్ని ధ్రువీకరణ పత్రాలను తిరిగి అందజేయాలని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీకి హైకోర్టు ఆదేశించింది.

**ఫీజు కోసం విద్యార్థుల భవిష్యత్తును బందీ చేయొద్దు**

విద్యార్థి ఉన్నత విద్య, ఉద్యోగం, తదుపరి చదువులకు సర్టిఫికెట్లు కీలకం. అలాంటి ధ్రువపత్రాలను ఫీజు బకాయిల పేరుతో నిలిపివేయడం విద్యార్థి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే చర్యగా హైకోర్టు తాజా తీర్పు లో పేర్కొంది. ఈ తీర్పుతో విద్యాసంస్థలు విద్యార్థుల సర్టిఫికెట్లను బందీ చేసే విధానాలకు గట్టి హెచ్చరికగా మారింది. ఏ విద్యాసంస్థ అయిన విద్యార్థుల సర్టిఫికెట్లను బంధి చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హైకోర్టు తీర్పు పై ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# బచ్చన్నపేటలో కాంగ్రెస్ కమిటీ దరఖాస్తుల స్వీకరణ...!



జనగామ/ బచ్చన్నపేట, ఆగస్టు 8 : జనగామ జిల్లా బచ్చున్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి.. నూతన కమిటీ నియామకానికి... దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. మండలంలోని గ్రామ శాఖలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కమిటీల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. నేడు (ఆదివారం) సాయంత్రం 6 గంటల వరకు మండల కాంగ్రెస్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని... మండల అధ్యక్షుడు మహమ్మద్ మసూద్ కోరారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పండుగ సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలి

**- సర్పంచ్ బెజరబోయిన యాకమ్మ వెంకటేష్**



ఆలేరు ఆగస్టు 8 దొరల అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప ప్రజావీరుడు పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సర్పంచ్ బెదరబోయిన యాకమ్మ వెంకటేష్ అన్నారు. శనివారం కొలనుపాకలో రెండు ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెండు ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు చాడ నాగరాజు, బెదరబోయిన సిద్ధిరాములు, ముదిరాజ్ సంఘం నాయకులు గుర్రాల బాలరాజ్, బెదరబోయిన శంకర్, దాసరి ఆంజనేయులు, మాటూరి నరసింహులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా కల్లూరి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



ఆలేరు ఆగస్టు 8(

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఆలేరు మండలంలోని కొలనుపాకలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, సర్పంచ్ బెదర బోయిన యాకమ్మ వెంకటేష్, మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగా స్వామి, నాయకులు బెదరబోయిన శంకర్, ఆరె మల్లేష్ గౌడ్, మామిడాల అంజయ్య, వార్డు సభ్యులు బల్లె సంపత్, బొంకూరు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పెద్దమ్మ ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు



ఆలేరు ఆగస్టు 8 కొలనుపాక గ్రామంలో శ్రీ పెద్దన్న ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంగం అధ్యక్షులు ఎల్మ కనకరాజు, గౌరవ అధ్యక్షులు కర్రీ సునీల్, ఉపాధ్యక్షులు తలారి కనుకయ్య, ప్రధాన కార్యదర్శి కాటబోయిన రాజు, సహాయ కార్యదర్శి బెదరబోయిన సుధాకర్, కోశాధికారి చిట్టబోయిన కేంద్రం, గుండెల మైపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఫేస్ వాల్యూ అడ్వకేట్స్...!

- న్యాయ వ్యవస్థకే చెంప పెట్టు....!?
- నాంపల్లి కోర్టు ముందు జరిగిన ఘటనతో అయినా అర్థం కావాలి...!
- అడ్వకేట్ పేస్ జడ్జి చూస్తే... జడ్జి పేస్ కానిస్టేబుల్ చూడలే...!
- అలాగే జడ్జిలు సైతం కేసును చూడాలి...! పేస్ వాల్యూను కాదు...!?
- వాస్తవం కేటీఆర్ వచ్చింది జడ్జీల ముందుచేతులు కట్టుకొని ఉండే తన కేసు కోసం...!
- కానీ కేటీఆర్ కున్న ప్రాధాన్యత జడ్జిలకి లేక నడిపించిన కాని స్టేబుల్స్...!
- జడ్జీలను కనీసం గుర్తించలేదని చర్చించుకోవటం విడ్డురం..!
- వాస్తవం కేటీఆర్ మొఖం తెలిసినట్లు జడ్జిల మొఖం తెల్వదాయే...!
- ఇక్కడ జడ్జీలు చాలా ఉన్నతమైన వారు... కానీ ప్రాధాన్యత మాత్రం కే టి ఆర్ కి...
- అలాగే పేస్ వాల్యూ చూస్తే ప్రాధాన్యత పేస్ కే...! కేసులకు కాదు...!?
- ఈ ఘటనతో నైనా న్యాయ వ్యవస్థలో మార్పు రావాలి..!
- డాక్టర్ మురహరి బుద్దారం 9441739988



హైదరాబాద్,ఆగస్టు,8, మెదక్ టుడే న్యూస్:(స్టేట్ బ్యూరో)

ఘటనలోకి వాస్తవీక కోణంలోకి వెళితే న్యాయం జరగాలంటే అందరు నమ్మేది అ దేశ రాజ్యంగాన్ని.. ఆ రాజ్యాంగాన్ని మన దేశంలో నడిపించేవి నాలుగు వ్యవస్థలు అందులో రాజకీయం మిగిలిన వ్యవస్థలతో చదరంగం ఆడితే మిగిలిన వ్యవస్థలు రాజకీయానికి ఎప్పటికప్పుడు చెక్ పెడుతూ వస్తాయి. అలా అడ్మినిస్ట్రేషన్, జర్నలిజం ఎవరి పాత్రలు వారు పోషిస్తూ సమాజానికి జరిగే న్యాయ, అన్యాయాలను ఎప్పటికప్పుడు ప్రక్షాళన చేస్తూ ముందుకు వెళుతుంటే పాలన గతితప్పినప్పుడు, అధికారం మితి మీరినప్పుడు, అహంకారం హద్దులు దాటినప్పుడు అడ్డంకులు వేస్తూ అహంకారాన్ని అణిచివేస్తూ అధికార మదాన్ని అదిమి పడుతూ ఎక్కడికక్కడ ఎప్పటికప్పుడు న్యాయం నాలుగు పాదాలపై సమపాళ్ళలో నడిచేలా చూసే పెద్దన్న పాత్ర పోషించే న్యాయ వ్యవస్థ పేస్ వాల్యూ అడ్వకేసీకి ప్రాధాన్యత ఇస్తే నాలుగు పాదాలపై నడవాల్సిన న్యాయం నవ్వులపాలు అవ్వటం అన్నట్టుగా మారి కొందరి గుప్పిట్లో న్యాయం మరియు అన్యాయం సమాజాన్ని పట్టి పీడించే డబ్బు దాసోహానికి వ్యవస్థలు గులాం గిరి చేయాల్సి వస్తుంది. కావున డబ్బు అనేది న్యాయం ముందు కీలుబొమ్మ కావాలి కానీ డబ్బు ముందు న్యాయం కీలుబొమ్మ కారాదు. అలాగే న్యాయ వ్యవస్థ కేసు కీలక పరిణామాన్ని చూడాలి. కేసులో ఉన్న పూర్వాపరాలను పరిశీలించాలి. ప్రజా క్షేమం కోసం, వ్యవస్థల రక్షణ కోసం ముందుండాలి. కేవలం పేస్ వాల్యూని నమ్ముకుంటే ఓ కేసు విషయంలో జడ్జి ముందు నిలబడి తన నిరపరాధాన్ని నిరూపించుకునేందుకు వచ్చిన కేటీఆర్ ను పేస్ వాల్యూతో గుర్తించిన కానిస్టేబుల్స్ ప్రతి రోజు కోర్టులో అనేకమందికి న్యాయం అన్యాయం జరిగిందని తెలిపే జడ్జీలను గుర్తించలేక పోయారు. మరి ఇప్పుడు జడ్జీలకు విలువ లేదనా లేక వారికి తెలువదనా...!? అలాగే ఒక బలమైన కేసును తీసుకున్న ఒక అడ్వకేటు ఆ కేసు వాదనలు వింటున్న ఆ జడ్జికి తెలియనంత మాత్రాన లేద మరో కారణం చేత పేస్ వాల్యూ ఉన్న అడ్వకేట్ వైపు మొగ్గ చూపితే కానిస్టేబుల్ చేసిందే నిజం అన్నట్టుగా ఉంటుంది...! అలాగే జడ్జి తీసుకునే పేస్ వాల్యూ నిర్ణయం కూడా సమాధానం చెప్పలేని సామాన్యుడికి దొరకని తెల్ల ఏనుగు కదలా న్యాయంపై అన్యాయం రాజ్యమేలుతూ పోయే అవకాశం న్యాయ మూర్థులు ఇచ్చినట్టుగా కేసులో ఉన్న వాస్తవం గ్రహించక ఫేస్ ను మాత్రమే గ్రహించినట్టుగా..! కొన్ని వేల కేసులు నీరు గారినట్టుగా న్యాయం మిగిలిపోయింది అన్న అనుకుంటున్న న్యాయవాదుల నోరు మెదపలేని గోడుగా మిగిలిపోయే వ్యవస్థ గా మిగులుతుందని అలాగే న్యాయం వైపు నిలబడే నాధుడే లేకుండా పోతాడని న్యాయ వాదుల వాదన. **మీ డాక్టర్ మురహరి బుద్దారం. అడ్వకేట్ 9441739988.**

# రాయి కొట్టడమే మా జీవనాధారం.. దానినీ అడ్డుకుంటే మా బతుకులు ఎలా?

**- వడ్డెరల ఉపాధికి అనుమతులు ఇవ్వాలి: మెదక్ జిల్లా అధ్యక్షుడు దండుగుల దుర్గా సాయిలు**







కొల్చారం, ఆగస్టు 8 ( మెదక్ టుడే న్యూస్):

మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంచెట్టిపల్లి చౌరస్తాలోని హనుమమ్మ ఫంక్షన్ హాల్‌లో శనివారం వడ్డెర ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మెదక్ జిల్లాలోని వివిధ మండలాల వడ్డెర సంఘం అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొని వడ్డెరల సమస్యలు, జీవనోపాధి, ఉపాధి అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు దండుగుల దుర్గా సాయిలు మాట్లాడుతూ.. వడ్డెరల జీవనం రాళ్లతో ముడిపడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ తాతల కాలం నుంచి తండ్రుల వరకు, ప్రస్తుతం తమ కుటుంబాలు కూడా రాళ్లు కొట్టి జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. అయితే ప్రస్తుతం రాయి కొట్టే వృత్తికి అడ్డంకులు ఏర్పడటంతో వడ్డెర కుటుంబాలు ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.

మెదక్ జిల్లాలోని అనేక వడ్డెర కుటుంబాలకు కనీసం గుంట భూమి కూడా లేదని, చాలామందికి సొంత ఇళ్లు లేకపోవడంతో వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. "మా బతుకు రాయిపైనే ఆధారపడి ఉంది. రాయి కొట్టడమే మా జీవనోపాధి. ఆ వృత్తిని కూడా అడ్డుకుంటే మా కుటుంబాలను ఎలా పోషించుకోవాలి?" అని ప్రశ్నించారు.గత రెండేళ్లుగా ప్రతి మండలంలో అటవీశాఖ అధికారులు రాళ్లు కొట్టే తమ సంప్రదాయ వృత్తిని అడ్డుకుంటున్నారని దుర్గా సాయిలు తెలిపారు. ఉపాధి కోల్పోవడంతో అనేక వడ్డెర కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. గత ప్రభుత్వాల సమయంలో కూడా తమ సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు.ప్రస్తుత ప్రభుత్వం వడ్డెరలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్‌గా జరుపటి జైపాల్‌ను, తెలంగాణ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్‌గా గుంజ రేణుకను నియమించడం పట్ల వడ్డెర సమాజం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.అడవుల్లోని బండలపై రాయి కొట్టేందుకు అనుమతులు ఇవ్వాలితెలంగాణ ముఖ్యమంత్రి తమ వడ్డెరల సమస్యలను ప్రత్యేకంగా పరిగణించి జీవనోపాధి కోసం అడవుల్లో ఉన్న అనుమతించదగిన బండలపై రాయి కొట్టుకునేందుకు చట్టబద్ధమైన అనుమతులు కల్పించాలని దుర్గా సాయిలు విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణ నిబంధనలను పాటిస్తూ, అటవీ శాఖ సంబంధిత అధికారుల పర్యవేక్షణలో వడ్డెరలకు ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక విధానం రూపొందించాలని కోరారు.వడ్డెర కుటుంబాలకు భూమి, గృహాలు, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు సంప్రదాయ వృత్తిని కొనసాగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సమావేశంలో నాయకులు కోరారు. వడ్డెరల బతుకులు రాయితో ముడిపడి ఉన్నాయని, ఆ రాయిని దూరం చేస్తే వారి జీవనాధారం కూడా దూరమవుతుందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు దుర్గ సాయిలు, కొల్చారం మండలం అధ్యక్షులు ఓర్స ఈశ్వర్, దారంగుల ఎల్లయ్య, ఎత్తరి పెంటయ్య, వల్లపు శ్రీనివాస్, సంపంగి రమేష్, జరుపటి రాజు, హనుమంతు, వెంకటేశం, యాదగిరి, నిఖిల్, రమేష్, ఎల్లేష్, కుమార్, నాగయ్య, శివరాములు, పోచయ్య, నాగరాజ్, వీరేశం వడ్డెర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదలలో అంగరంగ వైభవంగా బోనాలు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే





**గుమ్మడిదల, ఆగస్టు 08:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో శనివారం నిర్వహించిన దుర్గమ్మ తల్లి బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు నిర్వాహకులు, భక్తులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలంతా భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.తెలంగాణలో బోనాల పండుగకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉందని, తరతరాలుగా వస్తున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పండుగలను ప్రజలంతా ఐక్యతతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు.గుమ్మడిదల ప్రాంతం మరింత అభివృద్ధి చెందేలా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా తాము నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గుమ్మడిదల ప్రాంత ప్రజలందరికీ మంచి జరగాలని, నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మెదక్ టుడే దిన పత్రిక
ఆదివారం, 09 ఆగస్టు 2026

# ఒలంపియా స్కూల్‌లో సీబీఎస్ఈ ఖో-ఖో ఛాంపియన్‌షిప్--2026 ప్రారంభం

**- క్రీడలతో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి**
**- చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి: మల్టీజోన్ -- ఐజీ చంద్రశేఖర్ రెడ్డి**





**మెదక్,ఆగస్టు,8,మెదక్ టుడే న్యూస్,(ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్ ):** తూప్రాన్ పట్టణంలోని ఒలంపియా స్కూల్‌లో నిర్వహిస్తున్న సీబీఎస్ఈ ఖో–ఖో ఛాంపియన్‌షిప్--2026 పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్టీజోన్-- ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, ఐపీఎస్ ఖో–ఖో పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఐజీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,తాను పాఠశాల స్థాయిలో ఖో–ఖో, కబడ్డీ ఆడేవాడినని, ప్రస్తుతం టెన్నిస్ ఆడుతున్నానని తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు.చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలు,టీమ్ స్పిరిట్ పెంపొందుతాయని అన్నారు .విద్యార్థులు తమకు ఇష్టమైన క్రీడలో నైపుణ్యాన్ని పెంపొందించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.వివిధ ప్రాంతాల నుంచి ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. పోటీల్లో క్రీడాస్ఫూర్తితో, స్నేహపూర్వక వాతావరణంలో పాల్గొనాలని సూచించారు. ఈకార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐలు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, తూప్రాన్ ఎస్ఐ గంగా రాజు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యమైన పోలీసింగ్ అందించాలి

**మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌లో మల్టీ జోన్--X ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సమగ్ర తనిఖీ**






**మెదక్,ఆగస్టు,8,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్ )** ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన పోలీసు సేవలు అందించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని మల్టీ జోన్--ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, ఐపీఎస్ పోలీసు సిబ్బందికి సూచించారు.శనివారం మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సమగ్ర తనిఖీ నిర్వహించారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఆయన అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.స్టేషన్ రికార్డులు, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులు, సిబ్బంది పనితీరు, సాంకేతిక వనరుల వినియోగంపై సమీక్ష నిర్వహించారు.సీసీటీఎన్ఎస్--2.0, ఈ--సాక్ష్య, టీఎస్--కాప్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ పోర్టల్, సీడీఆర్, బాడీ వోర్న్ కెమెరాలు, డ్రోన్ టెక్నాలజీ వంటి ఆధునిక వ్యవస్థలపై సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని ఐజీ సూచించారు. ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేసి, ఫిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహరించాలని ఆదేశించారు. డయల్--112 కాల్స్‌కు తక్షణ స్పందనతో పాటు విజిబుల్ పోలీసింగ్, బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించా రు.అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన ఐజీ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హోంగార్డు తజ్జుద్దీన్ తన ఇద్దరు కుమార్తెలను ఎంబీబీఎస్ చదివిస్తున్న విషయం తెలుసు కున్న ఐజీ ఆయనను అభినందించారు.విధులు నిర్వహిస్తూ పిల్లలకు ఉన్నత విద్య అందించడం అభినందనీయమని, కష్టపడి పనిచేస్తూ పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.పోలీసు సిబ్బంది ఐకమత్యంతో పనిచేస్తూ ప్రజల్లో పోలీసు శాఖపై నమ్మకాన్ని మరింత పెంచేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐలు వెంకట రాజా గౌడ్, సుభాష్ గౌడ్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలే లక్ష్యంగా.. సొంత నిధులతో అభివృద్ధి పనులు

**- నల్లూరి హైట్స్‌లో 200 మీటర్ల సీసీ రోడ్డు ప్రారంభం..**
**- మొక్కలు నాటిన శశిధర్ రెడ్డి దంపతులు**





నల్లూరి హైట్స్ కాలనీ వాసులు కాటా శ్రీనివాస్ గౌడ్, శశిధర్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు.

**అమీన్ పూర్, ఆగస్టు 08:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** ప్రజా అవసరాలను గుర్తించి మౌలిక వసతుల కల్పనతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతున్న అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి సేవలను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ అభినందించారు.

**బీరంగూడ డివిజన్ పరిధిలోని నల్లూరి హైట్స్‌లో శశిధర్ రెడ్డి,** ఆయన సతీమణి మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి సొంత నిధులతో నిర్మించిన సుమారు 200 మీటర్ల సీసీ రోడ్డును కాటా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం కాలనీలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా

ప్రజా సేవలో శశిధర్ రెడ్డి ముందడుగు: కాటా శ్రీనివాస్ గౌడ్

ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో శశిధర్ రెడ్డి ముందుండటం అభినందనీయమన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కోసం సొంత నిధులను వెచ్చిస్తూ అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషకరమని తెలిపారు. ఒకవైపు రోడ్లు వంటి మౌలిక వసతులు కల్పిస్తూ, మరోవైపు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం మంచి ఆలోచన అన్నారు.

పదవులు, రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవే లక్ష్యంగా శశిధర్ రెడ్డి పనిచేస్తున్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, భగవంతుడు ఆయన్ను ఆశీర్వదించాలని ఆకాంక్షించారు.

ప్రజల అవసరాలు గుర్తించి.. పరిష్కారమే లక్ష్యం: శశిధర్ రెడ్డి

అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్నా వాటిని గుర్తించి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ నిధులతో పరిష్కరించాల్సిన సమస్యలను పరిష్కరించడంతో పాటు, అత్యవసరమైన చోట తన సొంత నిధులతో పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తన లక్ష్యమన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులతో పాటు పచ్చదనం పెంచేందుకు కూడా ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. నల్లూరి హైట్స్‌లో సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు మొక్కలు నాటడం ద్వారా కాలనీలో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడేందుకు కృషి చేశామని చెప్పారు. కాటా శ్రీనివాస్ గౌడ్ సహకారం, ప్రజల ఆశీర్వాదంతో రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ప్రజల నుంచి లభిస్తున్న తనపై మరింత బాధ్యతను పెంచుతోందన్నారు.

**కాలనీవాసుల కృతజ్ఞతలు**

తమ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి సొంత నిధులు వెచ్చించడంతో పాటు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇచ్చిన శశిధర్ రెడ్డి, లావణ్య శశిధర్ రెడ్డి దంపతులకు నల్లూరి హైట్స్ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించేందుకు ముందుకు రావడం ఎంతో సంతోషకరమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్, ఆత్మ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, నల్లూరి హైట్స్ కాలనీ వాసులు, వివిధ కాలనీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చేగుంటలో ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ముండ్ల పొదలు తొలగింపు

**చేగుంట, ఆగస్టు 8 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండల కేంద్రంలోని అంబేద్కర్ బొమ్మ వెనుక ఉన్న ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ముండ్ల పొదలు, తీగలు ఉన్నాయని మెదక్ టుడే పత్రికలో వార్త ప్రచురించిన వెంటనే అధికారులు స్పందించారు. శనివారం ఉదయాన్నే సంబంధిత అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఉన్న ముండ్ల పొదలను, తీగలను తొలగించారు. దీంతో ప్రమాదం తప్పిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించిన అధికారులకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



# ఎన్‌హెచ్--44పై నిఘా మరింత పటిష్టం

**- అతివేగం, ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి**
**- 24 గంటలూ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ**
**- తూప్రాన్ టోల్‌గేట్ కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేసిన ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి**



**మెదక్, ఆగస్టు 8 :**
జాతీయ రహదారి--44పై నిఘాను మరింత పటిష్టం చేయాలని మల్టీ జోన్--X ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, ఐపీఎస్, అధికారులను ఆదేశించారు. శనివారం తూప్రాన్ టోల్‌గేట్ వద్ద ఉన్న కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఆయన తనిఖీ చేసి, సీసీ కెమెరాల నిఘా, అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఏటీఎంఎస్) పనితీరును పరిశీలించారు.ఎన్‌హెచ్--44పై వాహనాల రాకపోకలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అతివేగం, రాంగ్ లేన్‌లో ప్రయాణం, వ్యతిరేక దిశలో వాహనాల రాకపోకలు,హెల్మెట్, సీట్‌బెల్ట్ ఉల్లంఘనలు, ట్రిపుల్ రైడింగ్ వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి, సంబంధిత పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఏటీఎంఎస్‌లోని ట్రాఫిక్ మానిటరింగ్ కెమెరాలు, వాహన వేగాన్ని గుర్తించే వీఎస్‌డీ, రాడార్ ఆధారిత హెచ్చరిక వ్యవస్థలు, వేరియబుల్ మెసేజింగ్ సైన్ బోర్డులు తదితర వ్యవస్థలను ఐజీ పరిశీలించారు. రహదారిపై ప్రమాదాలు, నిలిచిపోయిన వాహనాలు, అడ్డంకులు, పాదచారుల రాకపోకలను ఎప్పటికప్పుడు గుర్తించి తక్షణ చర్యలు చేపట్టేలా సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగిం చుకోవాలని సూచించారు.అతివేగంగా ప్రయాణించే వాహనాల ను గుర్తించి ఈ--చలాన్ ద్వారా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితులు గుర్తించిన వెంటనే పోలీస్, అంబులెన్స్ సిబ్బందికి సమాచారం చేరేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు.కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా 24 గంటలూ నిఘా కొనసాగించాలని, సీసీ కెమెరాలు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్, సాంకేతిక పరికరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని ఐజీ ఆదేశించారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, నేరాల నియంత్రణతో పాటు అత్యవసర సేవలకు వేగవంతమైన స్పందన సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈతనిఖీలో మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు, ఐపీఎస్, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, ఎస్ఐ గంగా రాజు, టోల్‌గేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఇంటర్మీడియెట్ విద్యార్థులకు గణిత, విజ్ఞాన శాస్త్ర అవగాహనా సదస్సు



**పటాన్ చెరు, ఆగస్టు 08:**
హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత మరియు గణాంక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం ముత్తంగిలోని మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల సంగారెడ్డి మరియు ఎస్.ఓ.ఇ. బాలికల కళాశాలల ఇంటర్మీడియెట్ విద్యార్థుల కోసం ఒక ప్రత్యేక గణిత, విజ్ఞాన శాస్త్ర అవగాహనా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ మెయిన్, అడ్వాన్స్‌డ్ మరియు ఇంజనీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఈఏపీసెట్) వంటి ప్రవేశ పరీక్షలకు విద్యార్థులు సమర్థవంతంగా సన్నద్ధమయ్యే వ్యూహాలను అందించడంతో పాటు, ఇంజనీరింగ్, గణితం మరియు విజ్ఞాన శాస్త్రాలలో ఉన్నత విద్యను అభ్యసించేలా వారిని ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.ఈ కార్యక్రమంలో భాగంగా అధ్యాపక బృందం మరియు విద్యార్థి స్వచ్ఛంద కార్యకర్తలు (వాలంటీర్లు) కలిసి పరీక్షలకు సంబంధించిన ముఖ్యమైన భావనలు, పరీక్షలో సమయాన్ని ఆదా చేసేందుకు గణితంలో సులువైన మార్గాలు (షార్ట్ కట్లు), శాస్త్రీయ సమస్యలను పరిష్కరించే పద్ధతులు అలాగే సరైన వృత్తి మార్గదర్శనంపై విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థులు నేర్చుకున్న భావనలను మరింత పటిష్టం చేసుకునేందుకు ఒక ఆసక్తికరమైన క్విజ్ పోటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ పోటీలో విజేత సాధించిన విద్యార్థులకు గీతం సంస్థ లోగోతో కూడిన నీటి సీసాలు (వాటర్ బాటిళ్లు) మరియు పెన్నులను బహుమతులుగా అందజేశారు.పోటీ పరీక్షల కోసం తమలో ఆత్మవిశ్వాసాన్ని, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాలను పెంపొందించిన ఈ ఆచరణాత్మక చిట్కాలను, సులువైన పద్ధతులను విద్యార్థులు ఎంతగానో ప్రశంసించారు. మొత్తంగా ఈ కార్యక్రమానికి విద్యార్థుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది.గీతం విశ్వవిద్యాలయం అధ్యాపక సమన్వయకర్తలు డాక్టర్ పి. నరసింహస్వామి, డాక్టర్ శివారెడ్డి శేరి, డాక్టర్ పి. జితేంద్ర సేనాపతి, డాక్టర్ ఎస్. చక్రవర్తిల పర్యవేక్షణలో... విద్యార్థులు త్రిషల్ సాయి వల్లేపల్లి, చింతలకుంట నితిన్ కుమార్, సుభాంగి పాండా, అనుష్క ప్రజాపతి, పిర్లమర్ల లక్ష్మీ వజ్ర, తలమంచి మనోజ్ కుమార్ తదితరులు ఈ సామాజిక సేవా (ఔట్ రీచ్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..